ChimataMusic.com
Patha Patala Parnasala

# కోయిల పిలుపే కోనకు మెరుపు

చిత్రం: అందాలరాశి (1980)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: సి. నారాయణ రెడ్డి

---

పల్లవి:

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

ఆఆ..అహాహ్హా..ఆఆ..అహాహ్హా

ఆఆ..అహాహ్హా..ఆఆ..అహాహ్హా

నీలి నింగికెంత ఆశ నేలపైన వాలాలని

గాలి అలలకెంత ఆశ పూలపైన తేలాలని

నీలి నింగికెంత ఆశ నేలపైన వాలాలని

గాలి అలలకెంత ఆశ పూలపైన తేలాలని

పెదవులకెంత ఆశ.. ఎంత ఆశ.. ఎంత ఆశ..

పెదవులకెంత ఆశ.. ఎంత ఆశ.. ఎంత ఆశ..

పదే పదే. పదే పదే ఒదిగి ఉండాలని

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు

<u>చరణం 2:</u>

కడలి పొంగు కోరుతుంది కన్నె వాగు కావాలని

వయసు జల్లు కోరుతుంది వలపు పంట పండాలని

కడలి పొంగు కోరుతుంది కన్నె వాగు కావాలని

వయసు జల్లు కోరుతుంది వలపు పంట పండాలని

హృదయం కోరుతుంది.. కోరుతుంది.. కోరుతుంది..

హృదయం కోరుతుంది.. కోరుతుంది.. కోరుతుంది..

ChimataMusic.com
Patha Patala Parnasala

ఇలా ఇలా.. ఇలా ఇలా.. కలిసి ఉండాలని

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు

కోయిల పిలుపే కోనకు మెరుపు

మాయని వలపే మనసుకు మెరుపు